www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక


సోమవారం, 6 నవంబర్ 2023 పేజీలు : 10




2లో..

# మీ క్షేమమే నా క్షేమం..

మైక్ ముందు ఐదు నిమిషాలు మాట్లాడలేని వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించారు: పొంగులేటి శ్రీనివాసరెడ్డి



## ఎమ్మెల్యే అభ్యర్థులకు

# కోవర్టుల భయం.!

అసెంబ్లీ ఎన్నికల వేడి అగ్గి రాజేస్తోంది. పోటాపోటీ ప్రచారాలతో నర్సంపేట నియోజక వర్గంలో ఎన్నికల సందడి నెలకొన్నది. మొన్నటి వరకు ఓ లెక్క ఇప్పుడు ఓ లెక్క అన్న తీరుగా పొలిటికల్ పార్టీలు ప్రచారంలో స్పీడ్ రెట్టింపు చేశాయి. అయితే మొన్నటి వరకు గెలుపు మాదే అనే ధీమా వ్యక్తం చేసిన ప్రధాన పార్టీ నాయకులకు కొత్త భయం వెంటాడుతోంది. వివిధ మండలాల నుండి ఆయా పార్టీలనుండి మరొక పార్టీలోకి చేరుతున్నారు. చేరిన తెల్లారే మరో పార్టీలోకి వెళ్లి కండువాలు మార్చుతున్నారు. దీంతో ఎమ్మెల్యే అభ్యర్థులకు కోవర్టుల భయం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎవరు తమ వారో.. ఎవరు బయట వారో అర్థంకాక లీడర్లు తలలు పట్టుకుంటున్నారు. ఎవరు ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియని పరిస్థితులు ఆయా పార్టీల్లో నెలకొన్నాయి.

- రోజురోజుకూ మారుతున్న రాజకీయ సమీకరణాలు
- స్థానిక లీడర్లకు నేతల తాయిలాలు
- ఒక్కోచోట ఒక్కో రేట్
- నర్సంపేట నియోజకవర్గంలో పోటాపోటీ ప్రచారాలతో ఎన్నికల సందడి

### వలస లీడర్లపైనే సందేహం..

ఎప్పటికప్పుడు మారుతున్న సమీకరణాలతో ఆయా మండలాల్లో పొలిటికల్ పార్టీల గ్రాఫ్ రోజురోజుకు చేంజ్ అవుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో నర్సంపేట నియోజక వర్గంలో నెక్కొండ, చెన్నారావుపేట, దుగ్గొండి, ఖానాపూర్, నల్లబెల్లి, మండలాల్లో మరింత స్ట్రాంగ్ అయ్యేందుకు పక్క పార్టీల లీడర్లే టార్గెట్ అ పార్టీల నర్సంపేట, ప్రధాన నాయకుల వలసలను ప్రోత్సహిస్తున్నారు.ఈ వలస నాయకుల్లో తెలిసిన కొంతమంది సొంత పార్టీలో సముచిత స్థానం దక్కకపోవడం, విభేదాలు కారణంగా కండువాలు మార్చితే మరికొందరిని మాత్రం సొంత పార్టీలే వారిస్ట్రాటజీలో భాగంగా ఇతర పార్టీల్లోకి కావాలనే పంపుతున్నట్లుగా తెలుస్తోంది.

2లో..

● వరంగల్, నెక్కొండ,అక్షరం న్యూస్

# వైరా రిజర్వాయర్‌కు నీళ్ల విడుదల చేస్తాం..



రిజర్వాయర్‌కు నీరు విడుదల చేయాలని బాణోత్ మదన్ లాల్ విజ్ఞప్తికి స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్..

**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్):** వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద పంటలు సాగు చేసిన రైతుల పంటలకు నీరు అందడం లేదని రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని సాగునీరు అందించి పంటలను కాపాడాలని ఖమ్మం వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ విన్నపించగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు రోజుల్లోనే వైరా రిజర్వాయర్ కు సాగునీరు విడుదల చేస్తాము అని హామీ ఇచ్చారు. దీనితో వైరా రిజర్వాయర్ ఆయకట్టు రైతుల అందరి తరపున బాణోత్ మదన్ లాల్ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# హెూమం నిర్వహించిన మంత్రి దంపతులు

వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ - స్నేహలత దంపతులు,కుమార్తె నందిని తో కలిసి స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక రుద్రాభిషేకం చేశారు.అనంతరం గణపతి హెూమం,నవగ్రహ హెూమం,నక్షత్ర హెూమాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పదిరె నారాయణ రావు,సర్పంచ్ నక్క మౌనిక రవితేజ,ఉప సర్పంచ్ పొరండ్ల శ్రీనివాస్,గ్రామ బి ఆర్ ఏస్ అధ్యక్షులు పర్శ కోటయ్య,ఎఎంసి ఛైర్మన్ పత్తిపాక వెంకటేష్,మండల బి అర్ ఏస్ అధ్యక్షుడు రాంచందర్ గౌడ్ , ఎంపిటిసిమూగల రాజేశ్వరి సత్యం,రాం రెడ్డి,జగన్,యగండ్ల తిరుపతి,కుమార్ ,కార్యకర్తలు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో కారు జోరు..

- అందరికంటే ప్రచారంలో ముందున్న ఎమ్మెల్యే కోరు కంటి చందర్
- వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరికలు
- కుల సంఘాలతో సమావేశాలు. ముస్లిం మైనార్టీల నుండి విశేష స్పందన
- దళిత సంఘాల మద్దతు చందర్ అన్ననే గెలిపించుకుంటామని మహిళల ప్రతిజ్ఞ
- కారు స్పీడ్ కు ప్రత్యర్థుల్లో బేజారు






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గంలో అన్ని పార్టీల ప్రచారాల జోరు ఊపందుకుంది.రామగుండం నియోజకవర్గంలో కారు జోరు హవా కొనసాగుతుంది ప్రచారంలో అందరికంటే బిఆర్ఎస్ అభ్యర్థి రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముందంజలో ఉన్నారు. మరోవైపు నామినేషన్ల ప్రక్రియ నడుస్తుంది.ఉదయం 10 గంటల నుంచి టాటా మ్యాజిక్లకు ఆయా పార్టీల అభ్యర్థులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పాటలతో ఓరెత్తే ప్రచారాలతో ప్రతి డివిజన్లో బస్తీలో తిరుగుతూ ప్రజల చెవుల్లో మోతలు మోగిస్తున్నారు. ప్రజా అంకిత యాత్రలో భాగంగా రెండు నెలలుగా పల్లె నిద్ర బస్తి నిద్ర పల్లెల్లో పట్టణాల్లో ప్రజా అంకిత యాత్రలో జోరుగా పాల్గొంటూ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు అడుగడుగునా ఎమ్మెల్యే చందర్ కు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ అధిక సంఖ్యలో పాల్గొంటూ జేజేలు కొడుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమం కోసం పేదల అభ్యున్నతి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలు

మిగతా2 లో..

# ఎమ్మెల్యే అభ్యర్థులకు కోవర్టుల భయం.!

(మొదటి పేజీ తరువాయి)

**- ప్రత్యర్థుల బలం..**

నాయకులు వారి బలహీనతల తెలుసుకోవడంతో పాటు ఎన్నికల ప్లానింగ్ స్ట్రాటజీలను తెలుసుకుంటే విజయ అవకాశాలు మరింత సులువు అవుతుందని భావిస్తున్నట్టు సమాచారం. అయితే వలస నాయకులు నమ్మడానికి ఎమ్మెల్యే అభ్యర్థులు వెనుకా ముందు ఆలోచిస్తున్నారు.

**- లోకల్ లీడర్లకు తాయిలాలు**

తమకు మద్దతిస్తే మిమ్మల్ని మేము చూసుకుంటాం అంటూ ఎమ్మెల్యే క్యాండిడేట్స్ హామీల వర్షం కురిపిస్తున్నారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తామని నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేస్తామని ఆఫర్లు సైతం ప్రకటించేస్తున్నారు. భాగంగా సర్పంచులు,ఎంపీటీసీలతోపాటు స్థానికంగా ఉండే లీడర్లకు అందులో తాయిలాలు సైతం ఇస్తున్నారు. కీలకంగా వ్యవహరించే సర్పంచులు,ఎంపీటీసీలకు, గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డ్ మెంబర్లకు వ్యక్తిని వ్యక్తి స్థాయిని బట్టి నగదును ఇస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. అంతేకాకుండా లోకల్ ఎన్నికలప్పుడు పార్టీ పూర్తి మద్దతు మీకే ఉంటుందని హామీ సైతం ప్రచారం జరుగుతోంది. నామినేషన్లు అయి ఎన్నికలు అయ్యేదాక ఎవరు ఎటు వైపు ఉంటారో వేచి చూడాల్సిందే మరి..!



# రామగుండంలో కారు జోరు..

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులను ఎన్నికల మేనిఫెస్టోను వివరిస్తూ తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం 400కే గ్యాస్ సిలిండర్ సౌభాగ్య లక్ష్మి పేరిట 3 వేల నగదు రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు అందించనున్నారు.అర్హులైన తెల్ల రేషన్ కార్డు పేదలకు 15 లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల జీవిత బీమా రైతు బంధు ఆసరా పెన్షన్ 2 వేలు నుండి 3000 లకు చేయడం ఎంతో ప్రజా ఆమోదయోగ్య మైన మేనిఫెస్టోను తయారు చేశారని ఎమ్మెల్యే చందర్ పార్టీ శ్రేణులు ప్రజలకు గల్లి గల్లి కి గడపగడపకు వినిపిస్తూ వివరిస్తూ ప్రజాదారణ పొందుతున్నారు. కారు స్పీడ్ జోరుకు ప్రత్యర్థి వర్గాలు ఇతర పార్టీల అభ్యర్థులు కంగు తింటున్నారు.ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నకు తమ సంపూర్ణ మద్దతు అంటూ మహిళలు ప్రతిజ్ఞ పునారు.దళిత సంఘాలు,ముస్లిం మైనారిటీలు,కుల సంఘాలు,కులవృత్తి సంఘాలు, సంఘటిత అసంఘటిత,ల్యాబ్ టెక్నీషియన్లు,ఆటో ఓనర్ డ్రైవర్ యూనియన్ నాయకులు, న్యాయవాదులు,ఆర్ఎంపిపీ ఎంపీ అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం,పద్మశాలి సేవా సంఘం,మున్నూరు కాపు సంఘం,ఆరెకటిక సంఘం ఇలా ఇతరత్రా సంఘాలన్నీ ఏకమై ఎమ్మెల్యే చందర్ కు మద్దతుగా నిలుస్తున్నారు.ప్రజాసేవ కోసం పరితపిస్తూ ప్రజల కోసమే తన జీవితం అంకితం అని తన తుది శ్వాస ఉన్నంతవరకు ప్రజల సేవ కోసమే పనిచేస్తానని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రతిజ్ఞ చేశారు.తనను ఆదరించి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి తన జీవితం ప్రజల కోసమే అంకితం చేస్తున్నానని అన్నారు.నిత్యం 18 గంటలు ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ ప్రతి ఒక్కరిని ప్రేమగా పలకరిస్తూ ఎమ్మెల్యే అనే అహంకారం లేకుండా ఇంట్లో కుటుంబ సభ్యునిగా అందరితో కలిసి మెలిసి కలుపుకొని పోయే గుణం ఉన్న చందర్ నే గెలిపిస్తామని మహిళా లోకం ముక్త కంఠంతో అంటున్నారు.ప్రచార హొరులతో ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవ చేయడమే మహాభాగ్యంగా భావించి విశ్రాంతి లేకుండా ప్రచారంలో తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రజలతో మమేకమవుతున్నారు.రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ కి వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎప్పుడో గతంలో జరిగిన సంఘటనలు ఇప్పుడు ఇప్పుడే జరిగినట్టుగా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్లోకి వ్యతిరేక సంకేతాలు పంపుతూ మెప్పు పొందాలని చూస్తున్న ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారు. రామగుండంలో జరిగే ప్రతిసారి ఎన్నికల్లో గోదావరిఖని కి చెందిన స్థానికుడిని ప్రజలుఆదరిస్తారు గెలిపిస్తారు.గెలిస్తే తమకు ఎవరు అందుబాటులో ఉంటారని ప్రజలు ఆలోచనలు చేస్తున్నారు. ప్రజలు ప్రతి ఒక్కరికి అందరితో కలివిడిగా ఉండే ఆప్యాయత తో పలకరించే కోరుకంటి చందర్ కే ఎక్కువప్రాధాన్యత ను ఇస్తున్నారు.ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాలను తీసుకొచ్చి ముఖ్యమంత్రి చే ప్రారంభింప చేశారు.సబ్ రిజిస్టర్ కార్యాలయం,కోర్టు భవనాల నిర్మాణాలు ఇండస్ట్రియల్ పార్క్ ఐటీ పార్క్ పెద్దంపేట రాయదండి కుర్సీ కమింగ్ భూముల కు పట్టాలు ఇప్పించి వారిలో కొత్త వెలుగులు నింపారు. గోదావరిఖని పట్టణాన్ని సుందరీకరణ చేసి ప్రధాన చౌరస్తాలను ఆధునికరించి వాటర్ ఫౌంటెన్ లను ఏర్పాటు చేసి సుందరీకరణ పట్టణంగా తీర్చిదిద్దారు సింగరేణిలో కారుణ నియామక ఉద్యోగాల ద్వారా తండ్రుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ఉద్యోగ నియమాకాలు చేసి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందిన వారిలో ఆనందం నింపారు సీఎం కేసీఆర్.మళ్లీ ఎన్నికల్లో నవంబర్ 30న జరిగే పోలింగ్ రోజున బిఆర్ఎస్ అభ్యర్థికే పట్టం కట్టి మళ్లీ ఎమ్మెల్యే నే కోరుకంటి చందర్ ను గెలిపించాలని కారు గుర్తుపై ఓటు వేయాలని ప్రజలు అంత కృతనిశ్చయంతో ఉన్నట్లుగా ప్రకటిస్తున్నారు.మిగతావారు వచ్చినట్లయితే కారుణ్య నియామకాలు ఉండకపోవచ్చు అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.24 గంటల కరెంటు కూడా ఉండకపోవచ్చు అని రేషన్ కార్డుల బోగస్ పేరిట ఏరివేత,వైఎస్ఆర్ పట్టాల రద్దుకు మిగతా ప్రధాన ప్రతిపక్ష పార్టీ ప్రత్యర్థి నాయకులు పూనుకునే అవకాశం ఉందని అనుమానాలకు తావిస్తుంది. ప్రాంతంలో దాదాగిరీ గుండాగిరి చెలరేగిపోతుందని ప్రజానీకం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన ప్రత్యర్థి పార్టీలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కబ్జాలు చేసే వారే చేరుతున్నారని అలాంటి వారి కంటే ఎంతో కొంత మేలైన కోరు కంటి చందర్ ను గెలిపిస్తేనే అన్ని విధాల రామగుండం నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని మేనిఫెస్టోలో రూపొందించిన అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అందరికంటే ఎంతో కొంత మేలు కోరు కంటి చందర్ అనే వాదన రామగుండం నియోజక వర్గంలో వినిపిస్తుంది.ప్రచారంలో ముందున్న కారు జోరు ఈనెల 24న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ గోదావరిఖని ఉండడంతో ఆరోజు సీఎం కేసీఆర్ ఎలాంటి వరాలు ప్రకటిస్తారో అనే ఆశతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.ముఖ్యమంత్రి బహిరంగ సభ తో చందర్ భారీ మెజార్టీ గెలిచి తీరుతారని ఈ ప్రాంత ప్రజలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.









## మీ క్షేమమే నా క్షేమం..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్ / తిరుమలాయపాలెం: మైక్ ముందు ఐదు నిముషాలు మాట్లాడలేని వ్యక్తిని శాసనసభ్యుడి గా మీరు గెలిపించారని ... అలాంటి వ్యక్తి మిమ్మల్ని కాదని అధికారం కోసం పార్టీ మారడు. అలాంటి వ్యక్తికి అవకాశం కల్పించిన మీరు నిత్యం మీ క్షేమమే నా క్షేమంగా భావించే నాకూడా మీ సహకారం అందించాలని... మీ సహకారంతో పాలేరు నియోజకవర్గంలో గెలిచి ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం ఎస్ ఆర్ కన్వెన్షన్ లో , తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ బూత్ సమావేశం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు... మీరు కష్టపడి గెలిపించిన వ్యక్తి పార్టీ లోనుంచి బయటకు పోయి ఆయన అనుచరులతో మిమ్మల్ని ఇబ్బందులు పెట్టాడని విమర్శించారు. గతంలో చేసిన తప్పును మళ్లీ పునరావృతం చేయొద్దని,మీకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏ ప్రలోభాలకు,ఎవరి బెదిరింపులకు భయపడొద్దు అన్నారు. త్వరలో జరగబోయే కురుక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణా రాష్ట్రంలో 70 నుంచి 78 సీట్లు తో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు చేశారు. ఎన్నికల సమయం ఇంకా 23 రోజులు మాత్రమే ఉందని ార్యకర్తలు కష్టపడండి, మీ కష్టాలు తీర్చే బాధ్యతన్నదన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాదు రాష్ట్రంలో డయినా ఎవరు దురొచ్చినా కాంగ్రెస్ జయాన్ని ఆపలేరని న్నారు.

**తొండ ముదిరి ఊసరవెల్లి లాగా తయారయ్యింది..: మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు...**

ప్రస్తుతం రాష్ట్రంలో దుర్మార్గమైన ప్రభుత్వం నడుస్తుందని,తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు కేసీఅర్ కుటుంబం అవినీతిలో ఆరితేరి పోయిందని,అది ఇపుడు శివలింగం మీద తేలులా తయారయ్యిందని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. ఒక నాడు కరువుతో అల్లాడిపోయిన పాలేరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దానన్నారు. అంత అభివృద్ధి చేసిన నన్ను కొంత మంది దుర్మార్గులు పార్టీకీ వెన్నుపోటు పొడిచి ఓడించారన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీలో మీరు కష్టపడి గెలిపించిన ఎమ్మెల్యే కేసీఅర్ కి అమ్ముడుపోయి పార్టీకి ద్రోహం చేశాడని విమర్శించారు. నియోజకవర్గాన్ని నలుగురు సామంత రాజులకు అప్పజెప్పి వాళ్ళు చేసే అరాచకాలను ఈ ఐదేండ్లు చోద్యం చూస్తూ కూర్చున్నాడని అన్నారు. ఇంత పెద్ద సమావేశంలో తమ్మినేని కృష్ణయ్య లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని, ఆయన ఆశయాలు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, రాంరెడ్డి చరణ్ రెడ్డి, మానుకొండ రాధ కిషోర్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి , బెల్లం శ్రీను , రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివ రామ కృష్ణ, కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 44 లక్షల 16 వేల 660 రూపాయలు

**..., కోటి ఒక లక్షా 66 వేల 860 రూపాయలు**

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -05 అక్షరం న్యూస్:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 44 లక్షల 16 వేల 660 రూపాయలలో సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి కోటి ఒక లక్షా 66 వేల 860 రూపాయలను విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సరైన ఆధారాలు సమర్పించ నందున 42 లక్షల 49 వేల 800 రూపాయల నగదు విడుదల చేయలేదని, రామగుండంలో జప్తు చేసిన 40 లక్షల రూపాయలను ఐటి అధికారులకు బదిలీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని, ఇప్పటి వరకు సి-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 81 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1206 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## విష జ్వరంతో యువకుడు మృతి



**పెద్దపల్లి రూరల్ నవంబర్ 05/అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామానికి చెందిన పిల్లి నరేష్( 26) సంవత్సరాల యువకుడు శనివారం రాత్రి మృతి చెందాడు స్థానికుల సమాచారం ప్రకారం.. చెట్టు పైనుంచి పడి చెయ్యి విరిగి ఇంట్లో ఉంటున్నా వ్యక్తికి జ్వరం రావడంతో శనివారం రాత్రి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తిని కుటుంబసభ్యులు పెద్దపల్లి ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అతడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బీఆర్ఎస్‌లో చేరిన దళితులు



**రామగిరి పెద్దపెల్లి జిల్లా నవంబర్ 05 అక్షరం న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో ఆదివారం పలువురు దళితులు కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఏస్ పార్టీలో చేరారు.వీరికి కండువా కప్పి పెద్దపెల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట. మధుకర్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ నుండి బేజ్జాల అనిల్,బెజ్జల.రమేష్,శంకర్,తిరుపతి, కొవ్వూరి నర్సయ్య,పుట్ట ఓదెలు,సారయ్య,కుక్క శివాజీ లు చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు,ఎంపిటిసి ధర్ముల రాజ సంపత్, ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బొంగురాల రవి,వెగొలపు మల్ల గౌడ్, పార్టీ అధ్యక్షుడు బాద్రపు ప్రశాంత్, సందవేన కుమార్, పనగంటి ప్రశాంత్, బేజ్జాల సతీష్, గడ్డం సదయ్య, బెజ్జల తిరుపతి లు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీకి రాజీనామా

**- మండల బీజేవైఎం నాయకులు**




**రాజన్న సిరిసిల్ల స్టాపర్ నవంబర్ 4(అక్షరం న్యూస్):**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల బీజేవైఎం మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు బిజెపి పార్టీకి రాజీనామా చేశారు. తనతోపాటు బీజేవైఎంలో పనిచేస్తున్న సుమారు 15 మంది కార్యకర్తలు కూడా రాజీనామా చేశారు. బిజెపి పార్టీలో సముచిత స్థానం లేకపోవడంతోనే పార్టీకి రాజీనామా చేసి నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. త్వరలో 200 మంది కార్యకర్తలతో బిఆర్ఎస్ లో చేరనున్నట్లు తెలిపారు. బీజేవైఎం ఉపాధ్యక్షులు భీమనాతిని ప్రకాష్,పిట్టల సాయికుమార్,రాధావినయ్ కుమార్,కార్యదర్శిషిక్,స్వామి, రంజిత్, సాగర్,అరుణ్,వికాస్,చందు, సురేష్,నితిన్,పవన్ పాల్గొన్నారు

# ప్రతిపక్షాలను నమ్మలేక గులాబీ పార్టీలోకి వలసలు

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్:** ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్ బిజెపి నాయకులు చేరుతున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తెలియజేశారు ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు బోడుకల ఓదెలు మసాల కిష్టయ్య మిట్టపల్లి రాజమల్లు కాదాసి లింగమ్మ కల్వల పోషాలు ఏడెల్లి చంద్రయ్య, బోడుకల పెద్ద రాములు మిట్టపల్లి సదానందం కుమారస్వామి మసాల పెద్ద శంకర్, గుంపుల ఓదెలు కాలువల పెద్ద సంపత్ ఏడెల్లి చిన్న శంకర్ మారుపాక రాజ్ కుమార్ ఆవునూరి సుమంత్ మోదుంపురం లక్ష్మణ్ లు బిఆర్ఎస్ లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని కెసిఆర్ భరోసా లో పేర్కొన్న 17 హామీలనే ప్రజలు నమ్ముతున్నారన్నారు సంక్షేమ పథకాల అమలు కేసీఆర్ తోనే సాధ్యమని, గత కాంగ్రెస్ పాలల్లో పింఛన్ 200 రూపాయలు మాత్రమే ఉండేదని ముఖ్యమంత్రి కేసీఆర్ 2000 రూపాయలకు పెంచాలని మరోసారి అధికారంలోకి రాగానే 5 వేలకు రూపాయల వరకు పెంచుతారన్నారు వికలాంగుల పింఛన్ 6000 చేస్తామని ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షలకు పెంచుతామని రైతు బంధును 16 వేలకు పెంచుతామన్నారు తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పార్టీతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రతి మహిళకు 3000 రూపాయలు నెలకు అందిస్తామని 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ గజవెల్లి పురుషోత్తం,ఎంపీటీసీ కొల్లూరి రమాదేవి రాయమల్లుమాజీ మార్కెట్ ఛైర్మెన్ కొట్టె సుజాత రవీందర్ ఉప సర్పంచ్ బోడకుంట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ బోటుకు రవీందర్ గ్రామ శాఖ అధ్యక్షులు గొర్ల మంథని రాజయ్య రెడ్డి రాజుల మోహన్ ఓర్సు స్వరూప బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి షాక్ రేవంత్ రెడ్డి సమక్షంలో చేరికలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపు



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ హవా నడుస్తుంది బిఆర్ఎస్ బిజెపిల నుండి పెద్ద ఎత్తున నేతలు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో చేరికలు కొనసాగుతున్నాయి ఆదివారం రోజున బిఆర్ఎస్ బిజెపిల నుండి పలువురు నాయకులు విజయరమణారావు ఆధ్వర్యంలో గాంధీభవన్ లో రేవంత్ రెడ్డి సమక్షంలో నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది తెలంగాణలో బీఆర్ఎస్ బిజెపిలో ఉన్న అసంతృప్త నేతలను కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిన నేతలను తిరిగి కాంగ్రెస్ లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలాన్ని చూపించి పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలను వెనుకకు ఆహ్వానిస్తుంది అందులో భాగంగానే పెద్దపల్లి నియోజకవర్గం లో పలువురి నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ గ్రామాల బీఅర్ఎస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీ వివిధ సంఘాల అధ్యక్షులు సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు మరియు ప్రజా ప్రతినిదులు సందవేని సునీత రాజేందర్ యాదవ్ పెద్దపల్లి మాజీ ఎంపీపీ అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తంబడవెని ఓదెలు యాదవ్ ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకం దార్ల సహకార యూనియన్ అధ్యక్షులుదారవెని నర్సింహ యాదవ్ జూలపల్లి సర్పంచ్ జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎలగందుల శంకరయ్య మూలసాల గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆడేపు వెంకటేశం రాఘవపూర్ గ్రామ సర్పంచ్ మేకల మల్లేశం యాదవ్ బోజన్నపేట గ్రామ సర్పంచ్ పెరక రిషిత రాజేందర్ నిమ్మనపల్లి గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ రాఘవపూర్ గ్రామ ఎంపీటీసీ కుంట రేవతి లింగమూర్తి రాఘవపూర్ గ్రామ ఉపసర్పంచ్ అడువాల తిరుపతి బాలరాజుపల్లి గ్రామ ఉపసర్పంచ్ కొట్టే రాజన్న వడ్కాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలబోతారం భాగ్యలక్ష్మి శంకర్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ కొమ్ము సంపత్ యాదవ్ సుద్దాల మాజీ సర్పంచ్ గుర్రాల వీరేశం బోంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ ఎలిచాల జ్యోతి ఆజనేయులు రాఘవపూర్ గ్రామ వార్డు సభ్యులు తాడిషెట్టి కవిత దేవేందర్ వార్డు సభ్యులు అడప శంకరమ్మ దామోదర్ వార్డు సభ్యులు కుమ్మరి లక్ష్మి తిరుమల్ వార్డు సభ్యులు కలవెని సతీష్ వార్డు సభ్యులు గుండ కుమార్ రాఘవపూర్ గ్రామ వార్డు సభ్యులు ఆకుల సంపత్ కాపు సంఘం అధ్యక్షులు కొమ్ము వినోద్ చాటకోళ్ల సతీష్ అర్కుటి సతీష్ చాటకొల్ల అశోక్ కొండ సుధాకర్ తాపీ సంఘం జిల్లా అధ్యక్షులు కల్వల రామస్వామి బీజేపీ సీనియర్ నాయకులు సిలుముల సంజీవ్ బుదారపు అభిలాష్ బీజేపీ సీనియర్ నాయకులు కొండపత్రి మధుకొలిపాక శ్రీనాథ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మరియు విజయరమణారావు గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ ఒక్కో సైనికుల లాగా పని చేయాలని తెలిపారు రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి





**- సిరిసిల్లలో కారు జోరు**

**- కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్**

**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్ 5 (అక్షరంన్యూస్):** సిరిసిల్ల పట్టణ 34వ వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ఆధ్వర్యంలో ఐదవరోజు ఇంటింటికి ప్రచారం చేయడం జరిగినది. సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేటీఆర్ ని భారీ మెజారిటీతో గెలిపించ డానికి మా వంతుగా మా వార్డ్ ప్రజల సహకారంతో కృషి చేయడం జరుగుతుం దని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వచ్చాయని తెలిపారు. మా సిరిసిల్లకు కేటీఆర్ ఇంటికి పెద్ద కొడుకని తెలిపారు. బి. ఆర్.ఎస్ ప్రవేశపెట్టిన 2000 రూపాయల పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, బతుకమ్మ చీరలు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో ప్రజలను ఆకర్షితులను చేశాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో కేటీఆర్ ను గెలిపించాలని కోరుకుంటున్నారనీ తెలిపారు. కేటీఆర్ సిరిసిల్ల నియోజక వర్గానికి ప్రతి ఇంటికి పెద్ద కొడుకు లాగా అని, 34 వ వార్డు ప్రజలకు దార్ల సందీప్ చిన్న కొడుకు లాగా అని వార్డ్ ప్రజలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బి.అర్. ఎస్. వార్డు అధ్యక్షులు మారుపాక శ్రీనివాస్, నాయకులు మామిడాల రమణ, వార్డు ప్రధాన కార్యదర్శి తాడూరి రమేష్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శం

**- కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలో రావాల్సిందే**

**- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ నవంబర్ 5 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బోయినపల్లి వినోద్ కుమార్ హాజరయ్యి అనంతరం తాను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తల్లిదండ్రు లు కన్న బిడ్డలను జాగ్రత్తగా సాకినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రాన్ని తన కన్న బిడ్డల వలే సాకుతున్నారని, రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారని, రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగా లంటే మూడవసారి కూడా బి.ఆర్.ఎస్ పార్టీనే గెలిపించాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయిన్ పల్లి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో దగా పడ్డ తెలంగాణ ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను రూపొం దించి పక్కాగా అభివృద్ధి బాటలో సీఎం కేసీఆర్ నడిపిస్తున్నారని, అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగు తున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవని తెలిపారు. ఈ సమావేశంలో బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబాయమ్మ, కార్యదర్శి మంజుల,బీ ఆర్ ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వేల కోట్లు దోపిడీ చేసిన కేసీఆర్‌ను ఓడించాలి

**- డా.ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్**

**- అధికారం అండతో కేసీఆర్ వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకొని, అక్రమంగా ఆస్తులు కూడబెట్టుకున్నారు**

**- పెద్దపల్లిలో దాసరి ఉషను అధిక మెజారిటీతో గెలిపించాలి**

**- బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణ**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 5 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతుందని,అధికారం ఉండతో లక్ష కోట్ల దోపిడి చేశారని డిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో డిఎస్పి పార్టీకి అవకాశం ఇస్తే నీతివంతమైన పాలన అందిస్తామని పెద్దపల్లి నుండి దాసరి హుస్సేను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.పెద్దపల్లి అసెంబ్లీ అభ్యర్థి దాసరి ఉష ఎన్నికల నామినేషన్ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రూ.లక్ష కోట్లు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లో అప్పు తెచ్చి,నాసిరకంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం వల్లనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలు తుంగలో తొక్కిన కేసీఆర్ ను వచ్చే ఎన్నికల్లో పాతాళానికి తొక్కాలన్నారు. మంత్రి కేటీఆర్ అండతో మానేరులో బీఆర్ఎస్ నేతలు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్నారు.రాష్ట్రంలో వేలకోట్ల కాంట్రాక్టులన్నీ ఆధిపత్య వర్గాలకే దక్కుతున్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని నియోజకవర్గంలో వేలాది ఎకరాల పేదల భూములను ఆక్రమించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఎన్నికల ముందు అనేక హామీలతో కేసీఆర్ ప్రజలను మభ్య పెట్టేందుకే దొంగ హామీలు ఇస్తున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే, రాష్ట్రం వచ్చాక మాత్రం కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందన్నారు.కేసీఆర్ హటావో, తెలంగాణకు బచావో అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రి పీఠంపై బహుజనుడిని కూర్చోవాలని లక్ష్యంతో బీఎస్పీ పోరాడుతుందన్నారు.బహుజన మహనీయుల ఆశయాల సాధనకై ఎన్నికల్లో పోటీ చేస్తున్న పెద్దపల్లి అభ్యర్థి దాసరి ఉషను ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించి, అసెంబ్లీకి పంపాలన్నారు.అనంతరం పెద్దపల్లి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

## వీర్నపల్లి మండల కేంద్రంలో ఘనంగా విరాట్ కోహ్లీ పుట్టినరోజు వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండల/నవంబర్05 (అక్షరం న్యూస్):** కేంద్రంలో సుభాష్ చౌరస్తా వద్ద విరాట్ కోహ్లీ అభిమానులు పుట్టినరోజు సందర్భంగా శతకం సాధించిన ఆనందంలో ఆయన జన్మదిన వేడుకలును ఆదివారం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌతమ్,అజయ్,రాకేష్,రాజు,సాయికిరణ్,అజయ్, ప్రవీణ్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పథకాల ప్రగతిని చూసి ఆశీర్వదిద్దాం

**- సీఎం కేసీఆర్ సారథ్యంలో పేదలకు వరం**

**- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి**



**రాజన్నసిరిసిసిల్ల/గంభీరావుపేట/నవంబర్5 (అక్షర న్యూస్): గంభరావుపేట్:** పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో గత పదేళ్లుగా అమలు చేస్తున్న పథకాల ప్రగతిని చూసి మంత్రి కేటీఆర్ ఆశీర్వదిద్దామని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంతో పాటు లింగన్నపేటలో ఆదివారం మంత్రి కేటీఆర్ కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి కమలాకర్ రెడ్డి హాజరై.ఇంటింటా ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ కు మద్దతుగా స్థానికనేతలతోకలిసిఓట్లను.అభ్యర్థించారు.కెసిఆర్ ఇచ్చిన మాట తప్పకుండా నెరవేరుస్తా రన్నారు.భారతదేశంలో ఆదర్శమైన పథకాలు పింఛన్లు, రైతుబంధు,కళ్యాణ లక్ష్మి తదితర పథకాలను అమలుచేసి దశలవారీగా పథకాల పైసలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు.సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చేసిన అభివృద్ధిని స్వాగతిస్తూ తిరిగి వారిని ఆశీర్వదించి మూడవసారి ప్రభుత్వాన్ని అధికారులు తీసుకోద్దామని వారు ఓటర్ల పిలుపునిచ్చారు.

## యువతకు ఆదర్శంగా కేటీఆర్

**- ఎల్లారెడ్డిపేట,యువ సమ్మేళనానికి భారీ సంఖ్యలో వెళ్లి కార్యక్రమానికి విజయంచేద్దాం**



**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్5 (అక్షర న్యూస్):** ఎల్లారెడ్డిపేటలో నిర్వహిస్తున్న యువ సమ్మేళనానికి భారీ సంఖ్యలో వెళ్లి విజయవంతం చేద్దాం అని కొండూరు రవీందర్ రావు. అన్నారురాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఐటీ మంత్రి కేటీఆర్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం యూత్ సభ్యులు ఏర్పాటు చేసుకున్న సమావేశానికి కొండూరు రవీందర్రావు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఎల్లారెడ్డిపేటలో నిర్వహిస్తున్న యువ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివెళ్లి కార్యక్రమానికి విజయవంతం చేద్దామని కొండూరు రవీందర్రావు వారికి పిలుపునిచ్చారు.యువతకి ఉపాధి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా రాష్ట్ర రాజధానిలో ఆయా పరిశ్రమల స్థాపనకు మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారన్నారనీ. అన్నారుఇకార్యక్రమంలో గివ్ తెలంగాణ ఫౌండేషన్ ప్రతినిధి కొండూరి సాంకేత్ రావు,యూత్ అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్,ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావుకి నివాళి అర్పించిన మదన్ లాల్..



**ఖమ్మం/వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్):** వైరా మండలం సిరిపురం గ్రామంలో మాజీ జడ్పీటీసీ తూము వెంకటేశ్వరరావు అనారోగ్యం తొ మరణించిన విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గం బీఆర్ యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సిరిపురం వెళ్లి తూము వెంకటేశ్వరరావు భౌతిక ఖాయం వద్ద పూల మాల వేసి నివాళి అర్పించారు.నివాళి అర్పించిన వారిలో దిశ కమిటీ సభ్యులు కట్టా క్రిష్ణార్జునరావు,వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన రావు,వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, కొత్తా వెంకటేశ్వరరావు,మెరంపుడి బాబు,మెరంపుడి ప్రజా,కామినేని శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.

## బీఆర్‌యస్‌లో చేరిన 35 కుటుంబాలు..

- పార్టీలోకి ఆహ్వానించినా మదన్ లాల్



**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ లో 35 మంది హమాలి కార్మికులు కుటుంబాలు ఆదివారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాణోత్ మదర్ లాల్ వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .అనంతరం బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని కార్మికుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని మదన్ లాల్ తెలిపారు. మదుపల్లి గిరి ఆధ్వర్యంలో 35 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరినారు. చేరిన వారిలో మదుపల్లి వెంకటేశ్వర్లు, మదుపల్లి నరసింహారావు, శివరాంపురం క్రిష్ణా,అక్కిశెట్టి క్రిష్ణా రావు,ఇమ్మడి సైదులు, లింగయ్య, శివ, రంగయ్య, అక్బర్, రాంమూర్తి, రామకృష్ణ, నాగిలి గోండ లింగయ్య,కే శ్రీను, యన్ శ్రీను, తాటిపూడి భద్రం,జే శ్రీను,జీవ రత్నం,యం సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పతేషాపూర్ యువకులు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 5 :** రఘునాథపల్లి మండలంలోని పత్తేశాపురం గ్రామయువకులు కాంగ్రెస్ పార్టీ అధినేతసోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీనా పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో సుమారు వంద మంది యువకులు జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డిఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ళ రవిగౌడ్, జిల్లా కాంగ్రెస్ గొట్టం భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హయత్ హలీ, కోఆప్షన్ మె%శీ%బర్ షబ్బీర్ మియా, గుగులోతు కొమురెల్లి, రవి కురుమ, గొట్టం కరుణాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు యామంకి శ్రీనివాస్, ఇబ్రహీంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు, పొకల శ్రీనివాస్, యమంకి మనోహర్ , ఎస్సీ సెల్ సందుపట్ల ప్రశాంత్ , కాంగ్రెస్ కార్యకర్తలు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సిఎం కేసీఆర్ అంటే నమ్మకం...





- సీఎం కేసీఆర్ అంటే విశ్వాసం...
- కాంగ్రెస్ను నమ్మితే మ్మోసపోతం గోసపడుతాం.
- రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 5/అక్షరం న్యూస్:** సిఎం కేసీఆర్ అంటే నమ్మకం, సీఎం కేసీఆర్ అంటే విశ్వాసమని రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. అదివారం ఆర్.ఆర్.గార్డెన్స్ లో 14 వ డివిజన్ కు చెందిన బి.జేపి నాయకులు అక్కపెల్లి మధన్ రావు ఆశతో పాటు 200 మంది బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరిక కార్యక్రమం లో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్,ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, కౌశిక హరి పాల్గొన్నారు.వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.(ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ను నమ్మతే మ్మోసపోతామని గొస పడుతామని అన్నారు. 55 ఎళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం అగమై యుందని తెలంగాణలో ఈ పరిస్థితి రావడం కాంగ్రెస్ పార్టి అసమర్ధ పాలన అన్నారు.సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయున తర్వాత పేదల ప్రజల బతుకులు మారయన్నారు.రామగుండం నియోజకవర్గం ప్రజల ఋణం తీర్చుకోవడానికి ఈ ప్రాంతంలో కేసీఆర్ ఆశీస్సులతో మెడికల్ కళాశాల తీసుకువచ్చమన్నారు .మహిళలు అంతా తమ ఆరోగ్యాల పట్ల శర్ద తీసుకోవాలన్నారు. తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో లో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని, రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి



కెసిఆర్ బీమా,ప్రతి ఇంటికి ధీమా పథకం,ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన,తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ,ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్,ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు.మంచి చేసే ప్రభుత్వానికి మంచి చేసే నాయకులకు మద్దతుగా నిలువాలని కారు గుర్తు కు ఓటు వేసిగెలిపించాలని,మనకు మంచి చేసిన సిఎం కేసీఆర్ను హ్యాట్రిక్ సిఎం చేయాలని,కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను దివించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,నాయకులు జక్కుల తిరుపతి, సింహచలం రత్నకర్,మెహిద్ సన్నీ,పల్లె శ్రీనివాస్ యాదవ్,ప్రభంజన్ రెడ్డి,రాగం శ్రీనివాస్,రాజమణి, శాంతలక్ష్మి,స్వప్న,రాజబాబు తదితరులు పాల్గొన్నారు



# బీరోలు...బంధంపల్లిలో బీఆర్ఎస్ ఖాళీ...

- పొంగులేటి సమక్షంలో 300కు పైగా కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక.

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్) తిరుమలాయపాలెం :** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు బీటలు వారుతూ వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు , ఉపసర్పంచ్ స్థాయి ప్రజాప్రతినిధులు మొదలుకొని వివిధ సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారు. తాజగా తిరుమలాయపాలెం మండలం లోని బీరోలు, బంధంపల్లి గ్రామాలకు చెందిన ముఖ్యనాయకులు ఎస్.కె. జాన్ బాబు, పయ్యా మల్లయ్య, చాగంటి వెంకన్న, ఉపేందర్ సహా 300కు పైగా కుటుంబాలు పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరికి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి



ఆహ్వానించారు. దీంతో ఆ రెండు గ్రామాల్లో బీఆర్ ఎస్ పార్టీ ఖాళీ అయిపోయింది. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ హస్తం పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యమే ధ్యేయంగా ఈ ఎన్నికల్లో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ఎవరికి వారే పోటాపోటీ కార్యక్రమాలు

- పద్మశాలి సేవా సంఘంలో విభేదాలు.రెండు వర్గాలుగా విడిపోయిన సేవా సంఘం.
- కుల బంధువుల్లో చులకన అవుతున్న ఇరువర్గాల నాయకత్వం.
- పట్టించుకోని జిల్లా నాయకత్వం.
- రెండు గ్రూపులను ఒకటి చేసి ఎన్నికలు నిర్వహించాలి
- ఎన్నికల నేపథ్యంలో ఐక్యంగా ఉంటేనే బలం బలగం.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 5/అక్షరం న్యూస్:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం లో విభేదాలు తీవ్రస్థాయికి చేరాయి.రెండు వర్గాలుగా మిగిలిపోయి ఎవరికి వారే పోటాపోటీ కార్యక్రమాలు చేసుకుంటూ ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకొని తమదే నిజమైన పద్మశాలి సేవా సంఘం అంటూ రాజకీయ నాయకుల దగ్గర చెప్పుకుంటూ ప్రజాప్రతినిధుల దగ్గర పరువు తీస్తున్నారని పద్మశాలి కుల బాంధవులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విభేదాలపై జిల్లా నాయకత్వంలోని కొందరి నాయకులను అక్షరం ప్రతినిధి వివరణ కోరగా జిల్లా నాయకుడు గుండేటి రాజేష్ మాట్లాడుతూ తాము ఎన్నిసార్లు చెప్పి చూసిన ఎవరు వినడం లేదని జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు కూడా ఇరు వర్గాలను పిలిపించి సమన్వయం చేసిన వినకపోగా ఒకరిపై ఒకరు ద్వేషాలు పెంచుకొని పోటాపోటీ కార్యక్రమాలు చేస్తున్నారని దీనివల్ల పద్మశాలి కుల బాంధవులు కుల సంఘం అప్రతిష్ట పాలు అవుతుందని చెప్పినప్పటికీ వినకుండా ఎవరి ఇగో వారే చూపిస్తూ ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు.పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం జిల్లా నాయకులు ఈ ప్రాంతంలో హనుమరాయమలు అందే సదానందం గుండెటి రాజేష్ లు ఉన్నప్పటికీ ఇద్దరినీ సమన్వయం చేసి ఒక తాటిపైకి తెచ్చే ప్రయత్నాలు ఏనాడు చేయలేదని చేసే పరిస్థితి ఉన్న వినే పరిస్థితి లేదని గుండెటి రాజేష్ అన్నారు.ఇప్పటికైనా జిల్లా నాయకత్వం జోక్యం చేసుకొని రెండు కార్యవర్గాలను రద్దుచేసి ఒక తాటి పైకి తీసుకువచ్చి పద్మశాలి సేవా సంఘానికి ఎన్నికలు నిర్వహించే తేదీని ప్రకటించి అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే ఎన్నికలు నిర్వహిస్తే అందరూ ఐక్యంగా పనిచేసే అవకాశం ఉంటుందని వారు అంటున్నారు.ఎన్నికల్లో ఓ వర్గం ఎమ్మెల్యేకు సపోర్ట్ చేస్తుండగా అదే వర్గంలోని కొందరు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా నిలిచారు.మరో వర్గం స్వతంత్ర అభ్యర్థి సోమరపు సత్యనారాయణకు మద్దతిస్తున్నారు.ఇలా ఎవరికి వారే రాజకీయ నాయకుల పంచన చేరి మద్దతు ఇస్తూ వారి స్వార్థం కోసం పద్మశాలి కుల బంధువులను పావులుగా వాడుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆత్మీయ సమ్మేళనాలతో ఎమ్మెల్యేలు తప్పుదారి పట్టించి ఒక వర్గమే తామే ఒరిజినల్ అంటూ చెప్పుకుంటూ ఎమ్మెల్యేను తప్పుదారి పట్టించడం మరో వర్గం నిజమైన కార్యవర్గం అంటూ సోమరపు సత్యనారాయణ మద్దతు ఇవ్వడం కుల బాంధవుల నిర్ణయాలు అభిప్రాయాలు తెలుసుకోకుండా వారికి వారే వారి స్వార్థం కోసం పద్మశాలి కుల సంఘాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ స్వార్థంతో లాభాపేక్షతో పనిచేయడం పట్ల పద్మశాలి కుల బాంధవుల్లో చులకన అవుతున్నారని భావన వినిపిస్తోంది. ఇప్పటికైనా పద్మశాలి రెండు వర్గాలు ఒకటై ఐక్యంగా కలిసి ఉంటే ఎన్నికల నిర్వహణకు సహకరించి ఒకే కార్యవర్గం ఉంటే ఈ ఎన్నికల్లో రాజకీయనాయకులకు పద్మశాలి సేవా సంఘం బలం ఏంటో చూపించవచ్చు బలగం ఏంటో చూపించవచ్చని వాదనలు వినిపిస్తున్నాయి.రాబోయే రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పద్మశాలి లో ఐక్యంగా ఉన్నారనే భావనతో ఎక్కువగా కార్పొరేట్ సీట్లను అడిగే అవకాశం కూడా ఉంటుంది దీనిపై జిల్లా నాయకత్వం రాష్ట్ర నాయకత్వం ఇక్కడి రెండు వర్గాల పద్మశాలి సేవా సంఘం నాయకుల తో చర్చించి ఒక తాటి పైకి తీసుకువచ్చే ఆలోచన చేయాలి వీరిరువురు కూడా ఆలోచించి ఒకటిగా కలిసి ఐక్యంగా పనిచేసేందుకు రాష్ట్ర జిల్లా నాయకత్వం చొరవ చూపితే పదిమందిలో చులకన కాకుండా పలు రాజకీయ పార్టీలు ఇతర కుల సంఘాల్లో సంఘాన్ని బదనం చేయకుండా పద్మశాలి సంఘం అంటే చులకన భావంతో చూస్తున్నందున ఐక్యంగా కలిసి ఉండేందుకు కృషి చేస్తే బాగుంటుందనేది కుల బాంధవులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేవైఎం నాయకులు



**రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్-05(అక్షరం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేవై ఎం నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగరావు అన్నారు ఆదివారం చీటీ నర్సింగరావు ఆధ్వర్యంలో తంగళ్లపల్లి కి చెందిన బిజెవైఎం నాయకులు -యినాకొలఆంజనేయులు, ప్రకాష్,వినయ్,శివ,అబిషేక్,స్వామి,రంజిత్,సాగర్,అరుణ్,వికాస్,చందు,సురేష్,నితిన్,పవన్ లు చేరారు.వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు.

## ఆటో డ్రైవర్లను కంటికి రెప్పలాగా కాపాడుకున్నా

- బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే సకల వర్గాలకు న్యాయం జరుగుతుంది.
- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరు కంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 5/అక్షరం న్యూస్:** రామగుండం నియోజకవర్గం లోని ఆటో డ్రైవర్లకు ఏ కష్టం వచ్చినా తాము నుండి వారికి సహాయ సహకారాలు అందించామని వారిని కంటికి రెప్పలగా కాపాడుకున్ని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఆదివారం మార్కండేయ కాలనీ లోని ఆర్కే గార్డెన్స్ లో ఆటో డ్రైవర్స్ ఓనర్స్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్,ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము ఎమ్మెల్యే గా గెలిచిన నాటినుండి ఈ ప్రాంతంలోని ఆటోడ్రైవర్లకు పోలీస్ శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాము చూసుకున్నమని చెప్పారు.ఆటో డ్రైవర్ల కష్టాలు తెలిసిన వాడిగా వారికి ఏ కష్టం వచ్చిన ముందుండి సహాయ సహకారాలు తన వంతుగా అందించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఆటో డ్రైవర్లకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నామని వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అన్నారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లోడిప్యూటీ మేయర్ అభిషేక్ రావు నాయకులు గోపు వఅయలయ్య యాదవ్ తానిపర్తి గోపాలరావు జహిద్ పాషా నీరటి శ్రీనివాస్ ముప్పిడి సత్యప్రసాద్ తోట వేణు ఈర్ల అయులయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా ...

- వైరా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమించిన... బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు: బోయినపల్లి కృష్ణమూర్తి..

ఖమ్మం/వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)వైరా నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా బాధ్యతలు కట్టబెట్టిన జిల్లా పార్టీ నాయకత్వానికి, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి, ఎంపీ నామా నాగేశ్వరరావు కి, రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి కి, రవిచంద్ర కి, వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే మదన్ కి



నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త బోయినపల్లి కృష్ణమూర్తి ధన్యవాదాలు తెలిపారు.
ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన దిశగా అందించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను, పార్టీ అధినేత ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోతు మదన్ లాల్ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వారు తెలిపారు.

# భూములను కబ్జాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

- విలీన గ్రామాలకు అన్యాయం జరిగింది
- ఆరు గ్యారెంటీ కార్డులతో ఇంటింటా ప్రచారం
- కేకే మహేందర్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ నవంబర్, 5 (అక్షరం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై సిరిసిల్ల పట్టణం 8వ,9వ వార్డు పెద్దూరులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ప్రజలకు, యువతకు వివరిస్తూ ప్రచారం కొనసాగిం చడం జరిగింది. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్ద నుండి విశేష స్పందన రావడం జరిగింద న్నారు. విలీన గ్రామాలను సిరిసిల్ల టౌన్ లో కలపడం వల్ల గ్రామాల ప్రజలు చాలా నష్టపోయారని అన్నారు. ఇంటి పన్ను అత్యధికంగా పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పేద ప్రజలు ఉండడానికి కావలసినటువంటి జాగలు కోనుకునే పరిస్థితిలో లేకుండా అత్యధికం గా రేట్లు పెరగడం జరిగిందన్నారు. తాత ముత్తాతల నుండి వచ్చినటువంటి భూములు ఏవైతే ఉన్నాయో వాటిని సిరిసిల్లలోని బిఆర్ఎస్ నాయకులు కబ్జాలు చేసి విలీన గ్రామాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నా రు. విలీన గ్రామాల ప్రజలను ఆదుకునే పరిస్థితిలలో బిఆర్ఎస్ ప్రభుత్వం లేదని, విలీన గ్రామాల ప్రజలు తమ యొక్క బాధలను మా దృష్టికి తీసుకొని వస్తున్నా రని తెలిపారు. ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ పథకంతో రైతులను ఆదుకోవడం జరిగిం దన్నారు. విలీన గ్రామాలు సిరిసిల్ల పట్టణంలో



విలీనం అయ్యాక ఉపాధి హామీ పథకం కనుమరుగైపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ప్రధాన కార్యదర్శి మంగకిరణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంభీరావుపేట ప్రశాంత్, వైద్య శివప్రసాద్, లక్ష్మీనారాయణ, మ్యాన ప్రసాద్, మంగ ప్రశాంత్, జాన ప్రభుదాస్, ఉపేందర్, శ్రీనివాస్, శేఖర్, రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్షంగా అందరం కలిసి పని చేద్దాం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**జనగామ/పాలకుర్తి /నవంబర్ 05/ అక్షరం న్యూస్:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్షంగా అందరం కలసి పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు .అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని ఆమె తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని గ్రామాలలోని ప్రతి ఇంటికి చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో దయాకర్ రావు ఓడించేందుకు ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు .దయాకర్ రావు చెప్పే మాయ మాటలు ఎవరు నమ్మవద్దని భయపడవద్దని అందరికీ అండగా ఉంటానని చెప్పారు .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 26 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకుంటున్నాడని 26 ఏళ్ల యశస్విని రెడ్డి చేతిలో ఓటమి తప్పదని ఆమె అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ నిరంజన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హమ్యానాయక్ మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి సురేష్ కృష్ణమూర్తి నాయకులు వెంగళరావు జలగం కుమార్ రవీందర్రావు గంగు కృష్ణమూర్తి మల్లారెడ్డి ప్రభాకర్ భాస్కర్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ ఎల్లయ్య నాగయ్య వెంకన్న పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రం విడుదల

- యంఆర్పిఎస్,యంఎస్పి నాయకులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్05/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ పట్టణంలో మాదిగల విశ్వరూప మహా సభ కరపత్రం విడుదల యంఆర్పిఎస్,యంఎస్పి నాయకులు. అయిజ పట్టణంలో నీ ఎస్సి కాలనీ లో మాన్యశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు రేపు నవంబర్ 11న హైదరాబాద్ లో జరుగు మాదిగల విశ్వరూప మహా సభ విజయవంతం చేద్దాం అంటూ యంఆర్పిఎస్ మండల ఇంచార్జీ నరేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో అయిజ ఎస్సి కాలనీలో గ్రామ పెద్దలు యువత సమక్షంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యంఎస్పి జిల్లా కన్వీనర్ అయిజ రాజు మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం రాజు మాదిగ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ ద్వారానే మన బిడ్డలకు ఉద్యోగ రాజకీయ అవకాశాలు మెరుగైతాయి. మన బిడ్డల భవిష్యత్ బాగుంటుంది అంటూ గత 30సంవత్సరాలు గా మాన్య శ్రీ మంద కృష్ణమాదిగ నేతృత్వంలో పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. నేడు అట్టి వర్గీకరణ అంశం చివరి దశలో ఉన్నది. ఈ నవంబర్ 1వ తారీఖు న హైదరాబాద్ లో పెరేడ్ గ్రౌండ్లో మాదిగల విశ్వరూప మహా సభ ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారు. లక్షలాది మంది మాదిగ బిడ్డల సాక్షి గా ప్రధాన మంత్రి తో ఇట్టి విషయం రేపు జరుగ బోయే పార్లమెంట్ సమావేశాల లోనే చట్టబద్దత కల్పిస్తామని చెప్పించెందుకే ఈ సభ ఏర్పాటు చెయ్యడం జరిగింది.

కావున ప్రతి మాదిగ బిడ్డా రాజకీయాలకు అతీతంగా ఇట్టి సభా కు విచ్చేసి విజయ వంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో

అయిజ మున్సిపాలిటీ చైర్మన్ చిన్న దేవన్న,నాలుగో వార్డ్ బీఆర్ఎస్ నాయకులు గజ్జి దేవరాజు,యంఆర్పిఎస్ నాయకులు ప్రసాద్, సురేందర్,డబుల్ రాజు,శాస్త్రి, శివ తో పాటూ గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే తుమ్మలను గెలిపించండి..

-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్):** వ్యక్తిగత, ప్రయోజనాలకు అవకాశం ఇవ్వకుండా కేవలం ప్రజా సంక్షేమ అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని కృషి చేస్తున్న సీనియర్ నాయకులు రాజకీయ అనుభవజ్ఞులు తుమ్మల నాగేశ్వరరావు ని గెలిపించి ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధిని మరింత సాధించేందుకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

ఆదివారం ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ మధురానగర్ రోడ్ నెంబర్ 1,2 లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ హస్తం గుర్తుకు ఓటేయాలని, ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం లో ఈనాడు కనిపించే అభివృద్ధి తుమ్మల హయాంలోనే ప్రతిపాదనలు చేశారని, తుమ్మల వేసి శిలాఫలకాల ఆధారంగా అభివృద్ధి జరిగింది తప్ప కొత్తగా ఏమి జరగలేదని, ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి అధికార అహంకారానికి కాకుండా అభివృద్ధికి ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బడే సాహెబ్ తాళ్లూరి జ్యోతి, తోట ప్రసాదు, మన్నెం, నరసింహారావు బమ్మిడి శ్రీనివాస్,ఎస్.కె మదర్ సాహెబ్, ఎస్.కె నాగ సైదులు, అరికట్ల శ్రీనివాసరావు బొబ్బిలి గోరెమియా, దొంత బోయిన,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న జరిగే పాలేరు నియోజకవర్గస్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

- పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్):** యాదవ్ ఈనెల 8న పాలేరు నియోజకవర్గస్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం ఉదయం11 గంటలకు నిర్వహించబడుతుందని, కావున యాదవ కురుమ లు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కూసుమంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. విచ్చేసిన యాదవ, కురుమలు,ప్రము ఖులు బాధ్యులు పాల్గొన్న సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ తీసుకు వచ్చి కులవృత్తులను ప్రోత్సహిస్తామని మాయ మాటలు చెప్పి, గొర్రెల పంపిణీ పథకం కొరకు డీడీలు కట్టించుకుని మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేయక తప్పదని, ఈ రాష్ట్రంలో 18 శాతం ఉన్న కురుమ యాదవులను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగకుం డా గొర్రెలు కాచుకునే వృత్తికే పరిమితి చేసి మన ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్న కెసిఆర్ ను ఓడించడమే లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహించబ డుతుందని, దీన్ని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, లోడిగ వెంకటరమణ, బుర్రి వీరభద్రం, బుర్రి కృష్ణ మెండెం వెంకటేశు, ఎర్రబోయిన వీరభద్రం బుర్రి ప్రవీణ్, బీరి సురేష్, రెడ్డబోయిన నవీన్, మాదరపోయిన శ్రీనివాసరావు యాదాల లింగయ్య, జంగా రామారావు, ఎర్రబోయిన నరసయ్య,చిలకల లింగయ్య జడ వినయ్, దోతి యాకూబ్ ఆడెపు నాగేశ్వరరావు, పల్లెబోయిన శ్రీనివాసరావు శీలం లచ్చయ్య, భారీ వీరభద్రం మార్గం మధు, ధోతి వెంకన్న జంగిలి వెంకటనారాయణ, దోతి నాగేంద్ర బుర్రి కృష్ణ, కన్నెబోయిన నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం...





**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/నవంబర్-05(అక్షరం న్యూస్):** ముస్తా బాద్ మండల కేంద్రం లో బీ ఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకు లు,కార్యకర్తలు, మహిళా నాయకులు విస్తృతంగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి మంత్రి కేటీఆర్ ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అసత్య ప్రచారాలు .కుటిల ప్రయత్నాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపడుతూ గ్రామస్తులను, మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. గడపగడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు ఎద్దండి నర్సింహా రెడ్డి ,బీ ఆర్ ఎస్ ముస్తాబాద్ సినియర్ నాయకులు ప్యాక్స్ చేర్మెన్ అన్నంరాజేందర్ రెడ్డి ,సంతోష్ రావు ,రమేశ్ రెడ్డి ,చెవుల మల్లేశ్ , నల్లనర్సయ్య ,దొరగొల్ల బాలయ్య .,సుమతి ,మట్ట రాణి ,డబ్బేడ రేణుక ,మెంగని స్వర్ణ , మనోహర్ , స్వామి ,అనమేని రాజు. కంచం నర్సిములు మంజుల ,గుండవేని సతీశ్ ,ముక్క మల్లయ్య,ధబ్బేడ రాజు , గణపతి ,నవాజ్ , పూస . బాలయ్య , సినియర్ నాయకుల పాల్గోన్నారు.

# నాయకులుగా కాదు మీ సేవకులుగా పని చేస్తాం

-కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయండి
-ఐదేండ్లకోసారి ఓట్ల కోసం వచ్చేటోళ్లను నమ్మద్దు
-కారు గుర్తుకు ఓటేసి మధన్నను ఆశీర్వదించండి
-మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 05 అక్షరం న్యూస్:** కంటి ముందు కన్పించే అభివృద్ధిపై ఆలోచన చేయాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ అన్నారు. రామగిరి మండలం సెంటనరీకాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక అభివృద్ధి పనులు చేసిన చరిత్ర పుట్ట మధూకర్‌దేనన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా ఈనాడు జెడ్పీ చైర్మన్‌గా నిరంతరం మంథని ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారన్నారు.తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేసే ప్రతిపథకం అందేలా చేశామని ఆమె తెలిపారు. ఒక్కసారి అవకాశం కల్పిస్తే నాయకులుగా కాకుండా మీ సేవకులుగా పనిచేశామని, ప్రతి పేద కుటుంబానికి తమవంతు సాయం అందించామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తనవంతు సాయం అందించడంతో పాటు తనతల్లి పేరున ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా అనేక సేవలు అందించారని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ బిడ్డల భవిష్యత్ బాధ్యతలు తీసుకుంటానని భరోసా ఇస్తున్నారని, అలాంటి నాయకుడిని దూరం చేసుకోవద్దని ఆమె కోరారు. మన ఓట్లతో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలకులు ఏనాడు మన గురించి పట్టించుకోలేదని,మన ఆకలి, కష్టాలు తీర్చాలనే ఆలోచన చేయలేదని ఆమె విమర్శించారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చి మళ్లీ ఐదేండ్లకు ఓట్ల కోసమే వస్తారని, అలాంటి వాళ్ల మాటలు నమ్మవద్దని అన్నారు. మన ఆత్మగౌరవం కాపాడుకునేలా ఆలోచన చేసి ఓటు వేయాలని, ఓటు వేసే ముందు ఆలోచన చేయకపోతే ఆగమైపోతామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనీఫేస్టోతో పాటు మధన్న మేనీఫేస్టోను వివరిస్తూ అవగాహన కల్పించారు కారు గుర్తు ఓటు వేసి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మరియు టిబిజికేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అన్నే నా పిల్లలకు అన్యాయం చేస్తుండు...

- భార్య చనిపోతే వచ్చిన 20 లక్షలు
- మధ్యవర్తిగా తీసుకొని చంపుతానని బెదిరిస్తుండు.
- విలేకరుల సమావేశంలో బాధితుడు గంజాయి మారయ్య ఆవేదన...




**ఖమ్మం /తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్ ):** నా భార్య గంజాయి రమాదేవి చనిపోతే జరిపిన పంచాయతీలో వచ్చిన 20 లక్షలను మధ్యవర్తిగా మా సొంత అన్నయ్య గంజాయి వీరన్న పిల్లల పేరు మీద వేయమని ఇచ్చిన డబ్బులను వడ్డీకి ఇచ్చానని అడిగితే చంపుతానని సంవత్సరకాలంగా బెదిరిస్తున్నాడని అధికారులు న్యాయంచేసి డబ్బులు ఇప్పించాలని ఖమ్మం రూరల్ మండలం, వెంకటగిరి గ్రామానికి చెందిన గంజాయి మారయ్య వేడుకుంటున్నాడు. ఆదివారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గంజాయి మారయ్య మాట్లాడుతూ.. నా భార్య గంజాయి రమాదేవి ఆత్మహత్య చేసుకుంటే కుల పెద్ద మనుషులు.. పల్లె గూడెంకు చెందిన కళ్లెం సీతయ్య, కొత్తూరు - సత్యనారాయణపురంకు చెందిన పస్తం వెంకన్న, గంధసిరికి చెందిన పస్తం రాంబాబు, మా సొంత అన్నయ్య గంజాయి వీరన్నలు పంచాయతీ చేసి రేవెల్ల రమేష్ ఇచ్చిన 20 లక్షలు తీసుకొని
ఆ డబ్బును నా ముగ్గురు పిల్లల పేరు మీద వేయమని చెప్పారన్నారు. కానీ ఆ డబ్బును మా అన్నయ్య వీరన్న వడ్డీకి ఇచ్చానని కొన్ని రోజుల తర్వాత ఇస్తానని సంవత్సరకాలంగా డబ్బులు ఇవ్వకుండా గట్టిగా అడిగితే నన్ను, మా అమ్మ మంగమ్మను చంపుతానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. పిల్లలతో చాలా ఇబ్బందులు పడుతున్నానని జిల్లా అధికారులు స్పందించి మా డబ్బులను ఇప్పించి నా పిల్లలకు, నాకు న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ విలేకరుల సమావేశంలో గంజాయి మారయ్య
తల్లి గంజాయి మంగమ్మ, పిల్లలు పాల్గొన్నారు.

# ఓయూ విద్యార్థులకు రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

- దరువు ఎల్లన్న డిమాండ్



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-05(అక్షరం న్యూస్):** ఓయూ విద్యార్థులకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు దరువు ఏల్లన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో అన్నారు. ఈ మధ్యకాలం లో సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి ఉస్మానియా యునివర్సిటీ విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయని ఆ వ్యాఖ్యలు ఎప్పుడు చేసిన అప్పటికి ఈ మధ్య కాలంలో వైరల్ గా మారాయని వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఉద్యమం జరుగుతున్న సమయంలో సమాఖ్య వాధ పార్టీలో ఉండి ప్రస్తుతం టిపిసిసి అధ్యక్షుడుగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి సమైక్య వాద బావాలు ఉన్న వ్యక్తి అని మండి పడ్డారు.
తెలంగాణ కు కాపలాగా ఉన్న కాపలా దారులకే ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ దే విజయమని 6వ తేదీన వేములవాడ ఎల్లారెడ్డిపేట లలో జరిగే యువ ఆత్మీయ సమావేశాలకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతున్నారు అని అట్టి సమ్మేళనాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జవహార్ నగర్ ను మోడల్ సిటీగా తీర్చి దిద్దుతా

- మంత్రి మల్లారెడ్డి



**జవహర్నగర్, అక్షరంన్యూస్:** మేడ్చల్ జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి బాలాజీ నగర్ ప్రధాన రహదారి చెన్నపురం, ప్రగతి నగర్, అంబేద్కర్ నగర్ వరకు, సుమారు 10,000 వేల మందితో భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజక అభ్యర్థి చామకూర మల్లారెడ్డి. అడుగు అడుగునా మల్లారెడ్డికి బ్రహ్మ రథం పడుతున్న జవహర్ నగర్ ప్రజలు. 19 డివిజన్ మూసిని గణేష్ గౌడ్, బట్టల పరమేశ్వర్ ఆధ్వర్యంలో 350 బైక్ లతో భారీ ర్యాలీగా బయలుదేరి దాదాపు 500 మంది యువకులు మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, జవహర్ నగర్ ను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే నని, రాబోయే ఎన్నికలలో తనను బారీ మెజారిటీతో గెలిపిస్తే, జవహర్ నగర్ ను మోడల్ సిటీగా తీర్చి దిద్దుతానని మల్లారెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి చామకూర మహేందర్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అభివృద్ధి సంక్షేమం బీఆర్ఎస్ తోనే సాధ్యం

- కౌన్సిలర్ జి. శివారెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 05/ అక్షరం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని నార్సింగి మున్సిపాలిటీ కార్పొరేటర్ జి. శివారెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ 5వ వార్డ్ లో బీ. ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి. శివారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల కోసం ప్రతిపక్షాలు చేసింది ఏమీ లేదని విమర్శించారు. అందుకే వారిని ఓట్లు అడిగేందుకు ప్రతిపక్షాలు భయపడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో గడిచిన 10 సంవత్సరాలలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా తెలంగాణను నిలిపారన్నారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. రాజేంద్రనగర్ లో బీ.ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, గండిపేట్ మండల్ అధ్యక్షులు నర్సింహా, వైస్ చైర్మన్ ప్రవీణ్ యాదవ్, మహేష్ రెడ్డి, పొన్న రమేష్, విశ్వనాథ్, యాదగిరి, అరికే రాము, అరికే మల్లేష్ , కార్యకర్తలు మరియూ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడిగా కందికొండ సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక..



**ఖమ్మం /తల్లాడ నవంబర్ అక్షరం 5 (అక్షరంన్యూస్):** మున్నూరు కాపు సంఘం పట్టణ సమావేశం నేలకొండపల్లి స్థానిక గౌతమి స్కూల్లో సాగి నగేష్ అధ్యక్షుడు జరిగింది. ఈ సమావేశానికి

ముఖ్య అతిథిగా మారిశెట్టి వెంకటేశ్వర్లు కనపర్తి నాగేంద్రరావు ఆకులు వెంకయ్య మానుకొండ దుర్గారావు నూతన కమిటీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడుగా కందికొండ సత్యనారాయణ ఉపాధ్యక్షుడిగా గుండా బ్రహ్మ ప్రధాన కార్యదర్శిగా ఉదయ భాస్కర్ సహాయ కార్యదర్శిగా తోట నరసింహారావు కమిటీ సభ్యులుగా ఏనుగుల శ్రీను చిటించెట్టి వెంకటేశ్వర్లు కందికొండ సాహితీ చిట్టెం శెట్టి ఉదయ భాస్కర్ ట్రెజరీగా తోట భాను అదే విధంగా మున్నూరు కాపు సంఘం యూత్ పట్టణ అధ్యక్షులుగా మద్రి శివ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగ్య నాగేశ్వరావు, తోట శీను, చిట్మించి రాంబాబు, జంగిలి శీను, బాజా నాగభూషణం, జంగిలి శేఖర్, కనపర్తి నాగేశ్వరావు, నున్న నరసింహారావు, మెట్టపల్లి వెంకటరమణ, ముల్లంగి వెంకటేష్, పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్లో చేరిక..పిండిప్రోలు నుంచి హస్తం గూటికి..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)తిరుమలాయపాలెం:** పిండిప్రోలు గ్రామానికి చెందిన వివిధ పార్టీల 20 కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్లోని పాలేరు నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని, పాలేరులో మీ శీనన్నను అధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు అంతా సహకరించాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో దూదిమెట్ల వెంకట్, షేక్ యాకుబ్ అలీ, పంజా శ్రీను, నజీర్, జైలా, జానీ, పాషా, మైబూ, నాగుల్ మీరా, పండూ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు



**రాజన్న సిరిసిల్ల/ నవంబర్ -5 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణంలోని 20వ వార్డు మరియు 32 వ వార్డు కు చెందిన యువకులు సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి యువకులకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు ఖాజా మోయినొద్దిన్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బారాస పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

- మండల అధ్యక్షులు గంప రాంబాబు,కోకన్వీనర్ గొడవర్తి.



**ములుగు/నూగూరు వెంకటాపురం/నవంబర్ 05/అక్షరం న్యూస్:** భారతీయ రాష్ట్ర సమితి గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని బారాస మండల అధ్యక్షులు గంప రాంబాబు,వెంకటాపురం, వాజేడు మండలాల కో కన్వీనర్ గొడవర్తి నరసింహమూర్తి అన్నారు. వీరిరువురి ఆధ్వ ర్యంలో ఆదివారం మండల పరిధిలోని బెస్త గూడెం గ్రామంలో పలు కుటుంబాల నుండి బిఆర్ఎస్ పార్టీ లోనికి చేరికలు కొనసాగాయి. గులాబీ పార్టీలో చేరిన వారికి గంప,రాంబాబు, గొడవర్తి లు కండువాలు కప్పి పార్టీ లోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ..జరుగు తున్న అసెంబ్లీ ఎన్నికల్లో సంక్షేమ పథకాలే బారాస పార్టీకి ఘన విజయాన్ని సాధించి పెడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథ కాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులు భద్రాచలం నియోజ కవర్గ ఎమ్మెల్యేలుగా ఉండడం వలన అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరా వును గెలిపించుకుని మన ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు ఎల్లవేళలా పార్టీ అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పిల్లారి శెట్టి మురళి,అధికార ప్రతినిధి దర్ర దామోదర్,సర్పంచ్ లు పూనెం శ్రీదేవి,చిడెం లాలిబాబు,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ,ముడుంబ శీనువాస్, శాంతమూర్తి యాదవ్,చింతల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించండి... ప్రాణం ఉన్నంతవరకు మీ తోనే ఉంటా..

- నా బలం ప్రజలే..
- 60 ఏళ్లు అధికారంలో ఉండి ఏమి చేయని కాంగ్రెస్..
- వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్



**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్):** నా బలం ప్రజలే నా ధైర్యం ప్రజలే నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలతోనే ఉంటాను ప్రజల మధ్యనే తిరుగుతాను అని వైరా నియోజకవర్గ. బీఆర్ యస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలో 20, 1 ,2 ,3, 4 వార్డులలో ప్రచారాన్ని మదన్ లాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ కు 20వ వార్డులో పట్టణ మహిళా అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు స్వాగతం పలికి హారతి ఇచ్చి నుదుట తిలకం దిద్దినారు. అనంతరం అక్కడ ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మదన్ లాల్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసారాన్ని ప్రారంభించారు. వాడ వాడ తిరుగుతూ ప్రచారాన్ని కొనసాగించిన మదన్ లాల్. ఒకటో వార్డులో ఎమ్మెల్యే రాములు నాయక్ ప్రచారంలో మదన్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. మధ్యలో చర్చ లలో ప్రత్యేక ప్రార్థనలు మదన్ లాల్ నిర్వహించారు. అనంతరం పలుచోట్ల మదన్ లాల్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలే నాకు బలం ధైర్యం అని అన్నారు .వైరా నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను అక్కున చేర్చుకొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నన్ను దీవించండి అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు ప్రజల మధ్య తిరుగుతూ ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధి ఆకాంక్షగా పనిచేస్తానని తెలిపారు. 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఇప్పుడు ఆరు గ్యారెంటీ ల పేరుతో అసలు గ్యారంటీ లేని విధంగా మాట్లాడుతున్నారని అన్నారు .60 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని ఇప్పుడు చేస్తాము అంటే ఎవరు నమ్మరు, ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి అంటే కేసీఆర్ కేసీఆర్ అంటే అభివృద్ధి అని ప్రజలు ప్రతి నోటా మాట్లాడుకుంటున్నారని తెలిపారు ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కరెంటు కోతలు లేవు, విత్తనాల ఇబ్బంది లేదు ,ఎరువులు కొరతలేదు ,పింఛన్లకు డోకా లేదు, రైతులకు ఇబ్బంది లేదు అలా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఒక్కసారి ఆలోచించండి ,కేసీఆర్ అభివృద్ధిని చూడండి నన్ను ఆశీర్వదించండి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి అని మదన్ లాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, వైరా మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహనరావు, బీ అర్ యస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వనమా చిన్ని, మేదరమెట్ల శ్రీనివాసరావు,మాదినేని రామా నారయణ,, ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, జడ్పీ కో ఆప్షన్స్ సభ్యుడు లాల్ మహ్మద్, కౌన్సిలర్లు మరికంటి డెడి కుమారి ,ఎదునూరు పద్మజ, మాదినేని సునీత, దారెల్లి ప్రవిత్ర కుమారి ,డాక్టర్ దారెల్లి కోటయ్య ,మాజీ వైస్ ఎంపీపీ తన్నీరు జ్యోతి ,బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు ,మద్దెల రవి ,మహిళా అధ్యక్షురాలు బాణోత్ సక్కుబాయి, కో ఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, బిబా సాహెబ్ ,కొత్తా వెంకటేశ్వరావు, మాదినేని దుర్గాప్రసాద్, ఏదునూరు శ్రీనివాసరావు ,మరికంటి శివ, లగడపాటి ప్రభాకర్ రావు, దొంతేబోయ వెంకటేశ్వర్లు,మేడురి రామారావు, దొంతేబోయన గోపి, తన్నీరు నాగేశ్వరావు ,పాముల వెంకటేశ్వర్లు, ఏనుగు హనుమంతరావు, నల్లబోలు వెంకటరెడ్డి ,పాషా ,ఆదురి ప్రేమ్ కుమార్ ,మూల దుర్గాప్రసాద్, కొణతాలపల్లి సుబ్బారావు, దాసరి శ్రీనివాసరావు ,మోటపోతుల సురేష్, మడుపల్లి కృష్ణ, నల్గొండ నాని ,పుప్పల అనంతరామయ్య, బత్తుల ఫణి, తన్నీరు కిషోర్ ,వల్లేపు రాము ,బత్తుల లింగారావు,వేముల రవి, గుజ్జర్లపూడి దేవరాజ్, బత్తుల వెంకటేష్ ,మాదినేని లక్ష్మణ్, యండ్రతి గోపాలరావు, నందిగామ మనోహర్ ,సోమవారం మల్లెపు రాము,మణిదిప్, విలాసాగరం నరేష్ ,నారపోగు కిరణ్, వీలా సాగరం సురేందర్, చింతలపూడి వెంకటేశ్వరరావు ,పమ్మి తిరుమలరావు, గూగులోతూ శివ, చాట్ల దానయ్య ,బోసు ,వీరబాబు, యండ్రతి ఉపేందర్, ఏలూరు నరసింహారావు, మంచికంటే అప్పారావు, గుత్తికొండ ప్రవీణ్ ,గద్వాల్ రాజేష్, ఏలయ్య, పుర్ణకంటి రామ లక్ష్మణ్, ఓంకార్ ,మన్యం సత్యానందం, వేల్పుల మురళి,,మాచర్ల శంకర్,అనుమెలు సైదులు,సాయి షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుతోనే ఉమ్మడి ఆదిలాబాద్ ఎడారిగా మారింది

- బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



**మంచిర్యా బ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు5, (అక్షరం న్యూస్) :** ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రీడిజైన్ చేసి,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంతోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అతి దారుణంగా ఎడారిగా మారిందని బహుజన్ సమాజ్ పార్టీ( బి.ఎస్.పి)రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.ఆ క్రమంలో చూస్తే.. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఆ పార్టీ ప్రచారం కోసం ఆదివారం మంచిర్యాల జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు ఎం.వెంకటేష్ గుణతో కలిసి క్యాతనపల్లి మున్సిపాలిటీలోని గద్దె రాగడిలో చెన్నూర్ అసెంబ్లీ అభ్యర్థి డా.దాసరపు శ్రీనివాస్ తో కలిసి మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ నాసిరకంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినట్లు ఆయన ఆరోపించారు.ఆ నేపథ్యంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించే తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణానికి 2006లో రూ.900 కోట్లు ఖర్చు చేసి భూసేకరణ పూర్తయినా ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు.ఆ తరుణంలో ప్రాణహిత -చేవెళ్ల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూనిర్వాసితులు పక్క ఇండ్లు లేక రేకుల షెడ్డుల్లో జీవిస్తున్నారన్నారు గుర్తు చేశారు.అయితే కేసీఆర్ పాలనలో సింగరేణి కార్మికులు అత్యంత దయనీయమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు.ముఖ్యంగా పాల కుల నిర్లక్ష్యంతోనే అన్నీ వనరులున్న చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు.అధికార పార్టీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వచ్చే ఎన్నికల్లో ఎన్ని కుట్రలు చేసినా ఓడిపోవడం ఖాయమన్నారు.కాగా గతంలో ఈ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు దొరలకు బానిసలయ్యారని ఘాటుగా వ్యాఖ్యానించారు. జనాభాలో 99 శాతం ఉన్న పేద వర్గాలకురాజ్యాధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు.ఆ సమావేశంలో బీఎస్పీ జిల్లా ఇంఛార్జి జాగిరి రాజేష్,ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి,విజయ్,జోనల్ మహిళా కన్వీనర్లు అర్చన,భవానీ,జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద,మాంతయ్య,సారయ్య,రాజు, నియోజకవర్గంలోని ఆ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయుడు ప్రచారం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్05/అక్షరం న్యూస్:**మండల పరిధిలోజోరుగా కొనసాగిన అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయుడు ప్రచారం. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఆదివారం నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయుడు ను ఘన స్వాగతం పలికిన అయిజ పట్టణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.గరుడా ఆంజనేయ స్వామి మరియు నీలకంఠేశ్వర స్వామి వారిని దర్శించుకున్న విజయుడు. అనంతరం గాంధీ చౌక్ నందు గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ చౌక్ నందు అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు విజయుడు ప్రచారం భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో అభిమానులు ప్రజలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను డోర్ టు డోర్ వెళ్ళి ప్రజలకు వివరిస్తూ ఇట్టి ప్రచారాన్ని కొనసాగించారు. ఈకార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఎంపీటీసీలు ,జడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలుచైర్మన్లు,వైస్ చైర్మన్లు,కో-ఆప్షన్ మెంబర్స్,వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,అయిజ మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వార్డు మెంబర్స్,పార్టీ కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆలోచించాలి...కమ్యూనిస్టులను బలపరచాలి..





- ప్రజా సమస్యలపై నికరంగా పోరాడుతున్న సిపిఐ(ఎం)ను గెలిపించండి..
- వైరా నియోజకవర్గం సిపిఎం అభ్యర్దిగా భూక్యా వీరభద్రం
- నవంబర్ 10న వైరా సిపిఎం అభ్యర్థి నామినేషన్..

**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్):** రాజకీయాలు వ్యాపారంగా మారిన ప్రస్తుత సమాజంలో చట్టసభలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉండాల్సిన అవసరం చాలా ఉన్నదని. ప్రజల పక్షాన నికరంగా నిలబడి నిజాయితీగా పోరాటం చేస్తున్న సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని, ఓట్లు వేసి గెలిపించాలని, అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం ఉంటేనే ప్రజలకు మరింత ప్రయోజనం కలుగుతుందని, వైరా నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చైతన్యంతో ఆలోచించి సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు విజ్ఞప్తి చేశారు. సిపిఐ(ఎం) పార్టీ వైరా నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఆదివారం వైరా పట్టణంలోని మధు విద్యాలయం నందు సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2018 నుంచి బిజెపి బలపడుతూ వచ్చిందని, బిజెపి పెరగకుండా నిలువరించేందుకు మునుగోడు ఎన్నికలలో వామపక్షాలు బిఆర్ఎస్ ను బలపరిచాయని, బిజెపిని ఓడించగలిగే పార్టీకి సిపిఐ(ఎం) మద్దతు ఇవ్వాలనే పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయం మేరకు మునుగోడు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ తో ఎన్నికల సర్దుబాటుకు ప్రయత్నించామని, కానీ కెసిఆర్ బిజెపితో ఒప్పందం చేసుకోవడంతో బిఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకున్నామని అన్నారు. తర్వాత కాంగ్రెస్ జాతీయ నాయకత్వం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి ఫోన్ చేసి ఎన్నికలలో కలిసి పోదామని కోరడంతో సీట్ల సర్దుబాటు కోసం ప్రయత్నం చేశామని, కాని సిపిఎం రాష్ట్ర కమిటీ అడిగిన స్థానాలు ఇవ్వకుండా కాంగ్రెస్ అవమానపరచిందని, చివరికి వారు ఇస్తానన్న మిర్యాలగూడ, వైరా నియోజకవర్గాలను కూడా ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. మునుగోడు ఎన్నికలప్పుడు కేసీఆర్ సిపిఎం మద్దతు అడిగారని, ఆ తర్వాత కూడా ఇది కొనసాగుతుందని కెసిఆర్ చెప్పారని, ఇప్పుడు కూడా కాంగ్రెస్ నాయకులే కలిసి పోటీ చేద్దామని అన్నారని, సిపిఎం పార్టీ పొత్తుల కోసం ఎవరితో వెంపర్లాడటం లేదని, బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ నవంబర్ 10 వ తేదీన వైరా నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం నామినేషన్ దాఖలు చేస్తారని, నామినేషన్ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి సిపిఎం సానుభూతిపరులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. కార్యకర్తలందరూ తమ శక్తినంతటిని కూడగట్టుకుని, ఉద్యమ ప్రతిష్ట నిలుపుకునే విధంగా, పార్టీ పునాదిని పెంచుకునే విధంగా పనిచేయాలని సిపిఎం అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలని కోరారు. డబ్బులు, అధికారం, పదవుల కోసం పార్టీలు మారే వారిని కాకుండా ప్రస్తుత ఎన్నికలలో నిబద్ధతతో నిజాయితీగా పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థి భుక్యా వీరభద్రంను గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ సిపిఎం సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, ఎర్రజెండా గురించి అవాకులు, చవాకులు పేలుతున్న వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. బూర్జువా పార్టీలకు, పెట్టుబడిదారులకు కమ్యూనిస్టు అభ్యర్థులు ఎన్నికల్లో గెలవడం ఇష్టం ఉండదని, కార్యకర్తలు అందరూ ఇష్టంగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఎన్నికలలో కేవలం డబ్బులు మాత్రమే అభ్యర్దిని గెలిపించవని, బూర్జువా పార్టీ అభ్యర్థులందరూ డబ్బులు పంచుతారని, కానీ ఒక అభ్యర్థి మాత్రమే గెలుస్తారనే విషయాన్ని సిపిఎం కార్యకర్తలు అందరూ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని, పోరాటాల స్ఫూర్తితో కార్మిక వర్గం, ప్రజలు సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. అసెంబ్లీలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారని, దీనిని ప్రజలు అర్థం చేసుకొని వామపక్షాలకు ఓటేయాలని, సిపిఎంకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం అభ్యర్థి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర సుధాకర్, పారుపల్లి ఝూన్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మల్లెంపాటి వీరభద్రరావు, వైరా నియోజకవర్గం పరిధిలోని వైరా రూరల్, కొణిజర్ల, ఎన్కూర్, కారేపల్లి, జూలూరుపాడు మండలాల కార్యదర్శులు తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, దొంతెబోయిన నాగేశ్వరరావు, కుందనపల్లి నరేంద్ర, యాసా నరేష్, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా ప్రజాసంఘాల బాధ్యులు, ముఖ్యులు పాల్గొన్నారు.